విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, మార్చి 2024

వెలుగోడు లో బెల్ట్ షాపుల జోరు - పోలీసుల బేజారు

విశాలాంధ్ర-వెలుగోడు : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు కాక ముందు, దశల వారిగా మద్యపాన నిషేధం విధిస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడింది కానీ, మళ్ళీ ఎన్నికలు వస్తున్నా మద్యపాన నిషేధం మాట దేవుడెరుగు . వీధి కోబెల్ట్ షాపు లు పుట్టుకొచ్చాయి. ఇంటింటికి రేషన్ బియ్యం లాగా, ఇంటింటికి మద్యం సరఫరా పథకం పెట్టినా ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు. మరి ఇంత విచ్చల విడిగా మద్యం విక్రయాలు జరుగుతున్న పోలీసుల పాత్ర ఏమి లేదా అంటే, బ్రహ్మాండంగా పాత్ర ఉందని చెప్పవచ్చు.ఎలాగంటే ఒక మనిషికి మూడు క్వాటర్ల కంటే ఎక్కువ ఇవ్వకూడదన్న నిబంధనలు ఉన్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైన్ షాపుల నుంచే ప్రతి బెల్ట్‌షాప్‌కు 2 నుంచి 4 వరకు మద్యం కేసులు సరఫరా అవుతున్నా, పోలీసులు మిన్నకుండి ఉన్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇంకా చెప్పాలంటే బెల్ట్‌షాపుల నిర్వహకులతో సత్సంబంధాలు కలిగి ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రార్ధనా మందిరాలు, మసీదు పరిసరాల్లో ఎలాంటి వైన్‌షాపులు కానీ, బెల్ట్ షాప్‌లు కానీ ఉండకూడదు.

అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్టుషాపులు ప్రతి కూల్డ్రింక్ షాప్ ల్లో మద్యం విక్రయాలు సాగుతున్నాయి. వీటిని ఎక్కువ శాతం అధికార పార్టీ సానుభూతి పరులే నిర్వహిస్తున్నారు. ప్రార్ధన మందిరాలు , మసీదు పరిసరాల్లో కూడా బెల్టుషాపుల నిర్వహణ జరుగుతుంది. షాపులోని ధర కన్నా, బెల్ట్ షాపుల్లో మద్యంధర క్వాటర్‌కు రూ.50 నుంచి రూ.100ల వరకు ఎక్కువగానే విక్రయాలు కొనసాగుతున్నాయి. వైన్ షాపులు సెలవు దినాల్లో అయితే ఇంకా ఎక్కువ ధరలకు బెల్టుషాపుల్లో అమ్ముతున్నారు.ఎన్నికల సమయం దగ్గరైన సందర్భంగా బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలజోరు ఇంకా ఎక్కువగా పెరగవచ్చని పలువురు పేర్కొన్నారు. మద్యం విక్రయాల్లో రక రకాల బ్రాండ్లు అమ్ముతున్నారని, కొన్ని మద్యం వల్ల మనుషుల ప్రాణాలు పోతున్నాయని పలువురు చెబుతున్నారు. కుటుంబాల్లో చిచ్చు రేపుతున్న, జీవితాలను నాశనము చేస్తున్న మద్యం విక్రయాలను పోలీసు అధికారులు, ప్రభుత్వం అరికట్టాలని మహిళా సంఘాలు కోరుతున్నాయి.

అక్రమ మద్యంపై కేసులు నమోదు చేశాం

వెలుగోడు మండలంలోఅక్రమ మద్యం, బెల్ట్ షాపుల విక్రయదారులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై భూపాలుడు తెలిపారు. ఇప్పటికే అక్రమమద్యం విక్రయదారులపై 10 నుంచి 12 కేసులు నమోదు చేశామన్నారు. ప్రార్థనా మందిరాల వద్ద బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారని ఆయన దృష్టికి తేగా, మా దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

గిరిజన కాలనీలో వసతులు కల్పించండీ-సీపీఐ

విశాలాంధ్ర-మహానంది: మండలంలోని అబ్బీపురం గ్రామంలోని గిరిజనకాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి ఆర్.సామేలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో పూరి గుడిసెలు వేసుకొని జీవిస్తున్న 42 కుటుంబాల గిరిజనులు సీపీఐ ఆధ్వర్యంలో అనేక ఆందోళనలకు స్పందించిన ప్రభుత్వం పట్టాలిచ్చిన రోడ్లు.సైడు కాలువలు, లైట్లు పక్కా గృహాలు. లాంటి మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారని ప్రభుత్వ యంత్రాంగం గిరిజనులను ఐటీడీఏ లో చేర్పించి మౌలిక వస్తువులు కల్పించాలని సీపీఐ ఆధ్వర్యంలో మహానంది ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్స్ కూడిన వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు, నాయకురాళ్లు, నాయకులు లక్ష్మీ దేవమ్మ, నాగమ్మ, లక్ష్మయ్య, ఆంజనేయులు, చిన్న ఆంజనేయులు, నరసింహుడు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కోట్లను గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం

విశాలాంధ్ర-డోన్ : డోన్ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి కూతురు నివేదిత రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం డోన్‌పట్టణంలోని సుందర్‌సింగ్ కాలనిలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా కోట్ల సుజాతమ్మ గతంలో గెలిచి పలుఅభివృద్ధి పనులు చేపట్టిందాన్నారు. గతంలో డోన్ పట్టణం తాగునీటి, ట్రాఫిక్ సమస్యతో సతమతవుతుంటే గాజులదిన్నే, ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టి సమస్యకు పరిష్కారం చూపిందాన్నారు. రాజకీయాల్లో మచ్చలేని కుటుంబమని ప్రజలు మరోమారు అందరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొత్రికే ఫణిరాజ్, నాయకులు ఓబులాపురం శేషిరెడ్డి, మద్రి రమణ, ఓం ప్రకాష్, శ్రీరాములు, అమకతాడు గోవింద రెడ్డి, భాష్యం శ్రీధర్, యల్లా గౌడ్, కమాల్, అన్వర్, వెంకటేష్ గౌడ్, జనసేన నాయకులు ఆలా మోహన్‌రెడ్డి, మహేష్, మహిళా నాయకులు రజని, సరోజ, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

14న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: ఈ నెల 14న(గురువారం) నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోని ఉపాధి అవకాశాలు పొందాలని రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా డిగ్రీ బిఎస్సి,బీసీఏ,బిబిఏ,బీకాం, బీటెక్ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. కాగా ఇంటర్వ్యూలు బహుళ జాతి కంపెనీకి చెందిన **'ఆల్ సెక్ టెక్నాలజీస్'** చెన్నై,బెంగళూరు వారి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు నిర్వహించబడతాయన్నారు. ముఖ్యంగా గ్రూప్ డిస్కషన్, స్క్రీన్ -1 టూ 1 అలాగే ఆపరేషన్ రౌండ్ మూడు విధానాల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే నిరుద్యోగ యువతీ యువకులు విద్యార్హత పత్రాలు, బయోడేటా, ఆధార్ కార్డు మరియు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తెచ్చుకోవాలని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కేబివి సుబ్బయ్య, డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, ప్రగతిరెడ్డి, యువిఎస్ కుమార్, కెఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛయుత వాతవరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: మండల పరిధిలోని రేవనూరు, కలుగొట్లగ్రామాల్లో మంగళవారం సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున జిల్లా ఎస్పీ కే. రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆళ్లగడ్డ డీఎస్పీ షేక్ షర్ఫుద్దీన్ సూచనలతో రేవనూరు ఎస్సై రామ్మోహన్ రెడ్డి,కోవెలకుంట్ల సబ్-ఇన్స్పెక్టర్‌లు యు.వి వర ప్రసాద్,పి.ఎస్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ సింగ్‌లతో కలసి సుమారు 60 బీఎస్ఎఫ్ కేంద్ర సాయుధ బలగాలు ప్రజలకు భరోసా కల్పించడంలో భాగంగా అల్లర్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలాగా శాంతిభద్రతలను కాపాడడానికి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పిస్తు కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - నందికొట్కూరు: రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు మంచి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని రేపు జరగబోయే ఎలక్షన్లలో ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగలింగం పేర్కొన్నారు. మంగళవారం నందికొట్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు, నిరుద్యోగులు, ఉద్యోగులు అందరూ తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. సీఎంను సామాన్య మధ్య తరగతి ప్రజలు సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలంటే ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలన్నారు. అనంతరం గోడపత్రిక విడుదల చేశారు. జిల్లా సెక్రటరీలు రవి, సురేష్, రమేష్ బాబు, సెక్రటరీ జి.సుంకన్నగౌడ్, మీడియా ఇంచార్జ్ లక్మన్న, కార్యకర్తలు శివ, అయ్యన్న, తదితరులు పాల్గొన్నారు.

మహానందీశ్వరుడి హుండి అధనపు ఆదాయం రూ.2.28 లక్షలు

విశాలాంధ్ర-మహానంది : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహానందీశ్వర స్వామివారికి రూ. 58,28,276 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కాపు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానందిదేవస్థానం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతేడాది శివరాత్రి ఉత్సవాల సందర్భంగా రూ.55,42,077 ఆదాయం వచ్చింది.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అదనంగా స్వామివారికి రూ.2,86,199లు ఆదాయం వచ్చిందన్నారు. అందరి సహకారంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంత మయ్యాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసిన అన్నిశాఖల అధికారులు,దేవస్థానం అధికారులు, సిబ్బంది, మీడియాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఏఈఓలు మధు,ఓ.వెంకటేశ్వర్లు, వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మధ్య మత చిచ్చుపెట్టి ఎన్నికల లబ్ధికే తిరిగి బిల్లులు తేవడం దుర్మార్గం

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో జరగబోయే ఎన్నికలలో ప్రజల మధ్య చిచ్చు రగిల్చి మళ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే సిఏఏ బిల్లును హడావుడిగా అమలుకు సిద్ధమవుతున్నదని సీపీఐ జిల్లా కార్య దర్శి ఎన్.రంగనాయుడు, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.బాబాఫక్రుద్దీన్‌లు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అజెండాలో భాగంగా ప్రజలను విభజించే,మత భావాలను రెచ్చగొట్టే సిఏఏబిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో ముస్లిం మైనార్టీలను ద్వితీయ శ్రేణి పౌరులుగాను ప్రజల హక్కులను హరించే సిఏఏ బిల్లును అందరూ వ్యతిరేకించాలన్నారు. దేశంలో సుప్రీం కోర్టు తీర్పుతో ఎలక్టరోల్ బాండ్లు, బహిర్గతం చేయా లని ఢిల్లీలో రైతులు చేస్తున్న ఆందోళనను దృష్టి మరల్చేందుకే మళ్లీ తెరపైకి సిఏఏ బిల్లు తెస్తుందని కేరళ రాష్ట్రం తరహాలో ఆంధ్రప్రదేశ్ లో కూడా అధికార, ప్రతిపక్ష పార్టీలన్నీ అమలు చేయమని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

తెల్లబోయిన ఎర్ర బంగారం..కుదేలైన మిర్చి రైతులు

పంటను దెబ్బతీసిన వైరస్‌తెగుళ్లతో భారీగా తగ్గిన దిగుబడి పడిపోయిన ధర

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ఎర్ర బంగారంగా పిలిచే మిర్చి చిన్న పోవడంతో రైతన్నల ఆశలు ఆవిరి అయ్యాయి. వ్యవసాయం అంటేనే ఎంతో వ్యయప్రయాసలతో కూడుకున్నది.లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి రెయిన్బోలు కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తే తప్ప పంట దిగుబడి రాదు.మిరప రైతులు వ్యవసాయం అనే ఆశల జూదంలో ఓడిపోయి నష్టాలను మూట గట్టుకునిఅప్పులో కురుకుపోయాడు.పంట సాగు పెట్టుబడిలో మూడోవంతు కూడా రాని దుస్థితి. పంటను మట్టుబెట్టిన వైరస్, తెగుళ్లతో మూడోవంతుకు తగ్గిన దిగుబడి, పాతాళంలోకి పడిపోయిన ధరలు అన్నదాతను కోలుకోలేని విధంగా దెబ్బతీశాయి. మూడేళ్లుగా మిర్చి ధరలు కళకళలాడంతో చాలామంది రైతన్నలు ఆ పంట సాగుపై ఆసక్తి కనపరిచారు. మిర్చి సాగుతోనన్న తమ కష్టాలు గట్టేక్కుతాయన్న ఆశతో సాగు చేస్తే రైతన్నలను నిండా ముంచింది. మండలంలోని కోటపాడు, తిమ్మనాయుని పేట,మదనంతపురం, ఎర్రగుడి, చింతలాయపల్లి, అబ్దుల్లాపురం, కోరుమానుపల్లి,తోళ్ళమడుగు,హనుమంతుగుండం, నందిపాడు తదితర గ్రామాల పరిధిలో బోరుబావులు కిందవందలాది ఎకరాలలో రైతన్నలు మిరప పంటను సాగు చేశారు. ఎకరాకు రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టి సాగు చేశారు. సరైన వర్షాలు లేకపోవడంతో పా టు పంట సాగు చేసినప్పటి నుండి వైరస్లు చుట్టు ముట్టడంతో దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. ఎకరాకు 15 నుండి 20 క్వింటాలు రావలసిన మిర్చి, కేవలం 3 నుండి 5 క్వింటాలు దిగుబడి మాత్రమే వస్తున్నది. దిగుబడి అంతంత మాత్రంగా ఉండటంతో పాటు మార్కెట్లో ధర అదఃపాతాళానికి పడిపోయింది. గతేడాది కొన్ని రకాల మిర్చి ధరలు క్వింటా రూ.25వేల నుండి 30వేలకు పైగా పలికింది. నేడు వాటి పరిస్థితి అంతంత మాత్రమే. దీంతో రైతన్న నష్టాలను మూట కట్టుకున్నారు. పంటను వైరస్ నుండి కాపాడుకోవడానికి విపరీతంగా మందులు వాడకం, దిగుబడి ధర దెబ్బతీయడంతో సాగు పెట్టుబడిలో మూడోవంతు కూడా రాలేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకుంటే కానీ గట్టెక్కిలేని పరిస్థితి నెలకొన్నది.

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-బేతంచెర్ల : రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బేతంచెర్ల మండలానికి సంబంధించిన వైసీపీ, టీడీపీ, జనసేన, సీపీఐలకు చెందిన సోషల్ మీడియా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రతినిధులకు వారు సూచనలిచ్చారు. సోషల్ మీడియా ప్రతినిధులు ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌ల వేదికగా వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం, మతాలు, కులాలు, వర్గాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం కాని పోస్టులు పెట్టడం చేయరాదన్నారు. ఫేక్ వార్తలు షేర్ చేయడం, పోస్ట్ చేయడం, ఫార్వార్డ్ చేయడం లాంటివి చేయకూడన్నారు. రాజకీయ పార్టీలు, పార్టీలోని వ్యక్తులు, రాజ్యాంగబద్ధ వ్యవస్థలు, వ్యక్తులను దూషిస్తూ, అసభ్య పదజాలంతో పోస్టులు పెట్టరాదని సూచించారు. రెచ్చగొట్టే విధంగా మాట్లాడే వారిపైన, పోస్టులు పెట్టిన వారిపైన జిల్లా కేంద్రం నుండి నిఘా వుంటుందని, వారిపైన పోలీస్ శాఖ తగిన విధంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలకు చెందిన సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కృషి

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నామని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. పట్టణంలోని శోభా ఘాట్ వద్ద మంగళవారం తమ తండ్రి స్వర్గీయ భూమా నాగిరెడ్డి ఏడో వర్ధంతి వేడుకల్లో ఆమె పాల్గొని తండ్రి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ, నంద్యాల ప్రాంతాల్లోని ప్రజలు కార్యకర్తల హృదయాల్లో తమ తల్లిదండ్రులు చెరగని విధంగా సు స్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. తాము కూడా వారి అడు గుజాడల్లో నడిచి కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా మని స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. పార్టీని నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలకు ఇకపై మంచి రోజులు రాబోతున్నాయని, కార్యకర్తలు వద్ద ఇబ్బందులు అన్ని తొలగించి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్ద పీట వేసింది వైసీపీయే -ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గడివేముల: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. మంగళవారం నాడు గడివేముల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నాలుగవ విడత వైయస్సార్ చేయూత చెక్కు పంపిణీ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ వీపీ నాగిరెడ్డి, జెడ్పీటీసీ ఆర్.బి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.5.16 కోట్లతో చేయూత చెక్కును మహిళలకు అందించారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మహిళలకు వైఎస్సార్ చేయూత కింద ప్రభుత్వం 18,750 అందిస్తుందని, మహిళల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. నవరత్నాల్లో భాగంగా రాష్ట్ర ప్రజలకు జగనన్న అమ్మఒడి, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, వైయస్సార్ పెన్షన్ కానుక ,వైయస్సార్ కాపు నేస్తం, పేదలకు ఇల్లు, జగనన్న చేదోడు, జగనన్న చేయూత, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, వైయస్సార్ చేయూత, రైతు భరోసా లాంటి పథకాలు అమలు చేసి పేదలకు చేయూత ఇస్తున్నారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పూర్తి నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ శివరామిరెడ్డి, పాదుపు లక్ష్మి సెక్రెటరీ అనురాధ, ఉప సర్పంచ్ బాలచెన్ని, వైసీపీ నాయకులు పోగుల చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శిరుప శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, దేశం సంజీవరెడ్డి, దుర్వేసి బండపల్లి రమేష్, ఈఓఆర్డి కాలిక్ భాషా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

రమజాన్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : ప్రతి సంవత్సరంలాగే ఈ రమజాన్ వసంతంలో గుర్తించిన పేదవారికి దాతల సహకారంతో రమజాన్ కిట్లు పంపిణి చేస్తున్నట్లు జమాఅతె ఇస్లామీ హింద్ నంద్యాల శాఖ అధ్యక్షులు అబ్దుల్ సమద్ తెలిపారు. మొత్తం 250 కిట్లకుగాను మొదటి విడత ఒక్కొకటి రూ.వేయి విలువగల150కిట్లు పంపిణి చేసినట్లు సమద్ తెలిపారు. ఒక కిట్టులో మంచి బియ్యం, మంచినూనే, చక్కెర, కంది పప్పు, గోధుమ పిండి తదితర పదకొండు వంట సరుకులు, రెండవ విడతగా వంద కిట్లు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు జకరియా, హాఫిజ్ షోయబ్ జమా, వీపీ ముస్తఫా, వి.సలీం, ఫయాజ్, యూనూస్, అఫ్రోజ్, దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు. ఈసమద్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతు సహనంతో తోటి మానవుల కష్టాలలో ఆదుకుంటు నిష్టతో ఉపవాసాలు నిర్వహించాలని, ప్రపంచ శాంతి కోసం, మన దేశ సుభిక్షంగా ఉండాలని దైవాన్ని ప్రార్థిస్తుండాలని కోరారు.

నాణ్యమైన విద్యుత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం కరివేన గ్రామ పరిధిలోని 4.10 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించి పూజా కార్యక్రమంలో పాల్గొని వేద పండితుల ఆశీర్వాదం పొందిన గౌరవ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు సయ్యద్ మీర్, మండల అధ్యక్షుడు రాజమోహన్ రెడ్డి, జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, ఎంపీపీ నల్లగాలువ తిరుపాలమ్మ, సింగిల్ విండో చైర్మన్ కౌన్సిలర్ విజయ్ చౌదరి, కరివేన సురేష్, కరివేన జయన్న, కరివేన సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు కరివేన గ్రామ చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ అధికారులు మొదలైన వారు పాల్గొన్నారు.

వీల్ చైర్ అందజేత

విశాలాంధ్ర-బనగానపల్లె: పట్టణానికి చెందిన డ్రైవర్ సుబ్రమణ్యానికి అవసరమైన వీల్‌చైర్‌ను మాజీ సర్పంచు బీసీ రాజారెడ్డి ఉచితంగా సోమవారం అందజేశారు. ధరూర్ సుబ్రమణ్యం డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవారు. మూడు నెలల క్రితం సుబ్రమణ్యంకు పక్షవాతం రావడంతో ఇంటికే పరిమితమయ్యారు. ఈవిషయం తెలుసుకున్న బీసీ రాజారెడ్డి సుబ్రమణ్యం ఇంటికెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం నడవలేని స్థితిలో ఉన్నందున ఎక్కడికైనా తీసుకెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని, వీల్‌చైర్ ఇప్పిస్తే తమకు చేదోడుగా ఉంటుందని కుటుంబ సభ్యులు బీసీ రాజారెడ్డిని కోరారు. స్పందించిన ఆయన వీల్ చైర్ తెప్పించి మంగళవారం సుబ్రమణ్యంకు అందజేశారు. భవిష్యత్‌లో సుబ్రమణ్యం కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని బీసీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీ వైఫల్యాలే టీడీపీ బలం - భూమా

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామా ల్లో గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం చేస్తు న్న అరాచకాలు వైఫల్యాలే టీడీపీకి బలంగా మారాయని ఆపార్టీ యువ నాయకులు భూమా జగత్ తెలిపారు. మండలంలోని మండలంలోని చిన్న వంగలిలో వైసీపీ నాయకుడు లక్ష్మీ కాంతరెడ్డి, కొండారెడ్డి, భికారి, మాబువలితో పాటు మరో 15 కుటుంబాలు భూమా జగత్ సమక్షంలో పార్టీలో చేరాయి. అనంతరం బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన ఉమ్మడిగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

జగన్ సంతోషం పంచారు-సోషల్ మీడియా చావు పంచారు

విశాలాంధ్ర-నంద్యాల రూరల్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలకు సంతోషం పంచారు. కానీ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీకి చెందిన సోషల్ మీడియా వారు ప్రజల చావుకు కారణం అవుతున్నారని వైయస్సార్ సిపి సోషల్ మీడియా నంద్యాల మండల కన్వీనర్ కానాల కాశీం విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా తెనాలికి చెందిన గీతాంజలి అనే మహిళ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతోమంది పేద మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. తాను కూడా సంక్షేమ పథకాల ద్వారా సొంత ఇల్లు జగనన్న చేయూత,ఆసరా లాంటి పథకాలతోనే కుటుంబ జీవన విధానం ఎంతో సంతోషంగా భర్త పిల్లలతో ఉండేవారమని ఆమె ఓ యూట్యూబ్ ఛానల్‌కు వివరించారు. దీంతో సహించలేని టీడీపీ, జనసేనలకు చెందిన సోషల్ మీడియా వారు ఆ మహిళను నానా దుర్భాషలాడుతూ వేధింపులకు కారణమై ఆమె ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పశువుల్లాగా ప్రవర్తించి గీతాంజలి మహిళను బాధించడంతో ఓనిండు ప్రాణం పరోక్షంగా బలి తీసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంఘటన పట్ల ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తీవ్రదిగ్భ్రాంతి చెంది ఆ కుటుంబ జీవనానికి తక్షణమే రూ. 20 లక్షలు ఇవ్వాలని అధికారులకు ఆదేశించడంతో కానాల కాశీం మీడియా ద్వారా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. మీడియా సమావేశంలో నాగరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ చేయూత పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పాణ్యం : మండల కేంద్రంలో గల శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం ఎంపీడీవో భాగ్యలక్ష్మి అధ్యక్షతన వైయస్సార్ చేయూత నాలుగో విడత పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు. ఎంపీపీ హుస్సేన్ బి,జెడ్పిటిసి సరళమ్మ, ఏపిఎం ప్రసాద్, వైసీపీ నాయకులు సూర్యనారాయణరెడ్డి, సర్పంచు పల్లవి, మండల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్క చెల్లెమ్మల ముఖాల్లో చిరునవ్వులు చూడాలన్న దృఢ సంకల్పంతోనే అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాల రూపంలో సీఎం జగన్ అందించడం జరిగిందన్నారు.సీఎం సందేశాన్ని చదివి వినిపించి, నాలుగో విడత వైఎస్ఆర్ చేయూత కింద 2,821 మంది సభ్యులకి రూ. 5.29 కోట్లను మంజూరు చేయడం సంతోషకరమన్నారు. అనంతరం సంబంధించిన మోగా చెక్కును మహిళల చేతుల మీదుగా అందజేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం చేశారు.

గడ్డివామి దగ్ధం లక్ష రూపాయలు నష్టం

విశాలాంధ్ర-పాములపాడు : ప్రమాదవశాత్తు గడ్డివామి దగ్ధమై సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగిన సంఘటన మండల కేంద్రమైన పాముల పాడులో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుల వివరాల మేరకు గ్రామానికి చెందిన రైతు ఏ సుబ్బారావుకు చెందిన గడ్డివాము ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. గ్రామస్తులు ఆత్మకూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసి ఆర్పి వేశారు. దాదాపుగా రైతుకు లక్ష రూపాయలు నష్టం వాటిని తెలిపారు.

యాగంటీశ్వరుడి రూ.14.46 లక్షల ఆదాయం

విశాలాంధ్ర - బనగానపల్లె: యాగంటి ఉమామహేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఉమామహేశ్వర స్వామికి వివిధ సేవా టికెట్ల అమ్మకం ద్వారా, లడ్డు ప్రసాదము అమ్మకము, టోల్గేట్ వసూలు, విరాళాలు మరియు తాత్కాలిక హుండి లెక్కింపు ద్వారా రూ.14,46,500 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ టి.బుచ్చిరెడ్డి తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, మార్చి 2024

మరో నాలుగు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్

- ఇంత వరకు అభ్యర్థులను ప్రకటించని టీడీపీ, వైసీపీ
- ఆందోళనలో అభ్యర్థులు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మరో నాలుగు రోజుల్లో ఎన్నికల కమీషన్ షెడ్యుల్ విడుదల చేసే అవకాశం ఉంది. ఇప్పటికే టీడీపీ, వైసీపీలు ఉమ్మడి జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించడంతో వారు ప్రచారంలో ఉన్నారు. మిగతా సీట్లు ప్రకటించకపోవడంతో అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు. ప్రతిపక్ష టీడీపీ 14 అసెంబ్లీ స్థానాలకు గాను ఇప్పటి వరకు 9 సీట్లను మాత్రమే ప్రకటించింది. ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, నందికొట్కూరుతోపాటు నంద్యాల, కర్నూలు పార్లమెంట్ స్థానాల అభ్యర్థులను ఇంత వరకు ప్రకటించలేదు. అధికార వైసీపీ నంద్యాల పార్లమెంట్‌తోపాటు నంద్యాల, శ్రీశైలం, ఆళ్ళగడ్డ,బనగానపల్లె, ఆదోని, మంత్రాలయం, పాణ్యం, అసెంబ్లీ సీట్లను ఇంత వరకు ప్రకటించలేదు. దీంతో అభ్యర్థులు ఎవరు అన్నదానిపై ఇంకా నాయకులు, కార్యకర్తల్లో అందోళనలో ఉన్నారు. టీడీపీ నుండి నంద్యాల పార్లమెంట్‌కు మాండ్ర శివానందరెడ్డి, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి లేదా ఆయన కుమార్తె బైరెడ్డి శబరి, కేవీ సుబ్బారెడ్డిలు పోటీ పడుతున్నారు. వీరిలో ఒకరిని అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఆలూరు సీటు వీరభద్రగౌడ్ లేదా వైకుంఠం కుటుంబంలో ఒకరికి సీటు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆదోని మీనాక్షినాయుడు, ఎమ్మిగనూరు బీవీ జయనాగేశ్వరరెడ్డి లేదా మాచాని సోమనాథ్, మంత్రాలయం తిక్కారెడ్డి లేదా రాఘవేంద్రలకు, నందికొట్కూరు కాకరవాడ చిన్న వెంకటస్వామి లేదా సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్థర్, గిత్తా జయసూర్యలలో ఒకరిని అభ్యర్థిగా దించే అవకాశాలు ఉన్నాయి. కర్నూలు పార్లమెంట్‌కు బీసీ సామాజిక వర్గంకు కేటాయించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే డాక్టర్ చంద్రశేఖర్‌యాదవ్, ఆదోని మాజీ మార్కెట్‌యార్డు చైర్మెన్ కురువ లక్ష్మీనారాయణ, పంచలింగాలకు చెందిన కురువ నాగరాజులు పోటీలో ఉండే అవకాశాలు ఉన్నాయి. కురువ నాగరాజుకు ఇప్పటికే అధినాయకత్వం సీటు ఇచ్చేందుకు అంగీకారం తెలియచేసినట్లు పుకార్లు వస్తున్నాయి. అధికార వైసీపీ ఇప్పటి వరకు సుమారు 9 సార్లు అభ్యర్థులను ప్రకటించినా ఉమ్మడి కర్నూలు జిల్లాలో చాలా సీట్లు పెండింగ్‌లో ఉంచింది. ప్రకటించిన ఎమ్మిగనూరు, కర్నూలు సీట్లను మరలా మార్పు చేయడం విశేషం. నంద్యాల పార్లమెంట్‌కు ఇంత వరకు అభ్యర్థిని ప్రకటింకపోగా పోటీలో సిట్టింగ్ ఎంపీ తప్ప మరోకరి పేరు వినపడటం లేదు. నంద్యాలలో సిట్టింగ్ ఎమ్మెల్యే శిల్పా రవికళాధర్‌రెడ్డి రంగంలో ఉన్నా ఆయనపై పార్టీలో వ్యతిరేఖత వ్యక్తం అవుతుంది. అయితే ఆయనకు సీటు ఇచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయి, శ్రీశైలం సిట్టింగ్ శిల్పా చక్రపాణిరెడ్డికి మరలా సీటు ఇచ్చే అవకాశం ఉంది లేదంటే ఆయన కుమారుడు శిల్పా కార్తీక్‌రెడ్డికి ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆళ్ళగడ్డ గంగుల కుటుంబంలో ఒకరికి సీటు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. బనగానపల్లె కాటసాని రామిరెడ్డి లేదా చల్లా కుటుంబంలో ఒకరికి సీటు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని పుకార్లు వస్తున్నాయి. చల్లా కుటుంబంలో ఉన్న అంతర్గత కలహాల కారణంగా అదిష్టానం కాటసాని రామిరెడ్డి వైపే మొగ్గుచూపే అవకాశాలు ఉన్నాయి. ఆదోని సాయిప్రసాద్ రెడ్డి, మంత్రాలయం బాలనాగిరెడ్డిలకు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. పాణ్యం సీటు ప్రకటించకపోయినా సిట్టింగ్ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికే ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అభ్యర్థులను ఇంకా అధికారికంగా ప్రకటించకపోవడంతో ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. అయితే ఇరు పార్టీల నాయకులు టిక్కెట్ విషయంలో ఇప్పటికే సీట్లు కేటాయించాలని నిర్ణయించుకున్న వారిని మౌళిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తుంది. మరో రెండురోజుల్లో అధికారికంగా సీట్లు ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇంతలో షెడ్యుల్ కూడా రానుండంతో అభ్యర్థులు ఇతర పార్టీలలో ఉన్న నాయకలను తమ వైపు తిప్పుకునేందుకు పాట్లు పడుతున్నారు. ఇప్పటికే అనేక మంది అధికారపార్టీకి చెందిన వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు , విద్యాకమిటి చైర్మెన్‌లు వైసీపీ వీడి టీడీపీలో చేరుతున్నారు. గ్రామాల్లో ఇప్పటికే రాజకీయంగా వెడెక్కింది. ఇటు అధికారపార్టీ, అటు ప్రతిపక్షపార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఎలాగైనా విజయం సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు.

ప్రారంభమైన ఆర్‌యూ, పీజీ సెమిస్టర్ పరీక్షలు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : రాయలసీమ విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదటి సెమిస్టర్ పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆర్‌యూతోపాటు నందికొట్కూరు నంద్యాల ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఆదోని జ్యోతిర్మయి డిగ్రీ కళాశాలలో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 549 మంది విద్యార్థులు 507 మంది హాజరయ్యారని 42 మంది విద్యార్థులు గేదెరయ్యారని యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ వెంకటేశ్వర్లు తెలిపారు. 92 శాతం హాజరయినట్లు వారు వెల్లడించారు.

మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం పెంచిన జీతాలివ్వాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : దశాబ్ద కాలంగా పని చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమ్మె ను చేపట్టి సాధించుకున్న జీతాలను ప్రభుత్వం ఇవ్వాలని, అదేవిధంగా గతంలో మాదిరిగా కార్మికులకు (సియల్) సెలవులను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియుల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటియుసి నాయకులు రంగన్న,తుమ్మ గురుదు, సిఐటియు నాయకులు గోవిందు, రాముడు, ఐఎఫ్టియు నాయకులు ప్రసాద్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జనవరి నెలలో మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని 16 రోజులపాటు మున్సిపల్ కార్మికులను సమ్మె చేపట్టడం జరిగిందని, ఈ సమ్మెతో ప్రభుత్వం దిగివచ్చి కార్మిక సంఘాల నాయకులతో న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తాం తక్షణమే సమ్మెను విరమించాలని ప్రభుత్వం కోరడంతో కార్మికుల సమ్మెను విరమించడం జరిగిందనీ, కార్మికుల సమస్యల పరిష్కారంకై అనేక హామీలు ఇచ్చిన వాటి అమలకు జీవోలను విడుదల చేసి చేతులు దులుపుకోవడం జరిగిందని, మున్సిపల్ కార్మికుల సమ్మెను విరమిస్తే కాంట్రాక్ట్ కార్మికులకు 21000 వేతనాలు, వెహికల్ డ్రైవర్స్‌కు 24000 వేతనాలు, కార్మికులు సమ్మే చేసిన 16 రోజులకు కూడా వేతనాలు ఇస్తాం, కార్మికులకు ప్రమాద శాతం మరణిస్తే 7 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో చెల్లిస్తాం, క్లాప్ ఆటో డ్రైవర్లకు 18500 వేతనం తో పాటు రిటైర్మెంట్ అయిన కార్మికులకు 100000 పాటు నెలకు రూ.2 వేల పింఛన్ ఇస్తామని అనేక హామీలు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. సమ్మెను విరమించి నెలరోజులు దాటినప్పటికీ ఈ హామీల అమలకు ప్రభుత్వం నుండి ఎటువంటి జీవోలు విడుదల కాకపోవడంతో కార్మికులు నిరుత్సాహాన్ని గురవడం జరిగిందని, కాబట్టి తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సంబంధించి జీవోను విడుదల చేయాలని లేని పక్షంలో కార్మికులు ఓట్ల రూపంలో ప్రభుత్వానికి గుణపాతం చెప్తారని వారు హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

కస్తూర్భాలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : క్రిష్ణగిరి కస్తూరి బాలికల పాఠశాల, కాలేజీలో విద్యనభ్యసించేవారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ చైతన్య ప్రవంతి అన్నారు. మంగళవారం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ 2024 - 25 విద్య సంవత్సరానికి విద్యను అభ్యసించే విద్యార్థినిలు క్రిష్ణగిరి కస్తూరిబా పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశం కొరకు 40 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇంటర్ కాలేజీ ప్రవేశం కొరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి గ్రూపులో చేరేందుకు 40 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు. 7,8,9 తరగతిలో ఖాళీగా మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేస్తామని ఆమె అన్నారు. అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ దారిద్రరేఖ దిగవనున్న బాలికలు బడి ఈడు పిల్లలు అందరూ ఈనెల 12వ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఏప్రిల్ 11లోపు దరఖాస్తులకు అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఎండల తీవ్రతతో పుచ్చకాయలను ఆశ్రయిస్తున్న ప్రజలు

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలో రోజురోజుకు పెరుగు తున్న ఎండల తీవ్రతకు ప్రజలు తట్టుకో లేక పోతున్నారు. వేసవి ఎండల్లోనే ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. ఎండ వేడిని తట్టుకోవడానికి ప్రజలు ,యువకులు ఎల్ఎల్సీ దిగువ కాలువలో జలకాలాడుతున్నారు. ఎండ నుండి ఉపశమనం పొందడానికి పుచ్చకాయలు, తాటి ముంజలు తినడం వల్ల వీటికి మంచి గిరాకీ పెరిగింది . కొబ్బరి బొండాలు, లస్సి, కూల్‌డ్రింక్స్‌ను ఆశ్రయిస్తున్నారు. ఎండల్లో పని చేస్తే వడదెబ్బ తగులుతుందని వడదెబ్బ సోకకుండా జాగ్రత్తలు పాటించాలని ఎక్కువ మోతాదులో నీటిని త్రాగాలని వైద్యాధికారి డాక్టర్ బిందు మాధవి అన్నారు. ఎండలో ప్రజలు ఎక్కువ తిరగవద్దని దీనివల్ల సోకే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. మేత కోసం పొలాలకు వెళ్లిన పశువులు ,మేకలు. చెట్టు నీడలో నిలబడి సేద తీరుతున్నాయి .వేసవి ఎండలు దృశ్య కురువ సంగం నాయకులు బసవరాజు, మాషా అల్లా సంఘం నాయకులు చికెన్ మా భాష, గడి నాడు కన్నడ యోగ సంఘం నాయకులు శివకుమార్ , జనసేన పార్టీ , ఎస్ ఎస్ వి ఆధ్వర్యంలో ఆయా కూడలిలో జనసమూహం ఉన్నచోట చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. వేసవి ఎండలు ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో మంచి నీటి సమస్య ఏర్పడిందని ప్రజలు ఆరోపించారు .అధికారులు మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని సర్పంచులు విజ్ఞప్తి చేశారు. బడి పిల్లలకు వడదెబ్బ తగలకుండా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం వంటి పూట బడులను ప్రారంభించాలని విద్యార్థులు తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ డీఈఓకు విజ్ఞప్తి చేశారు.

నడిరోడ్డే.. బస్టాండ్

విశాలాంధ్ర - హొళగుంద : మండల కేంద్రమైన హొళగుందకు ఆంధ్ర కర్ణాటకకు చెందిన ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ బస్సులు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. బస్సులకు సరైన బస్టాండ్ లేక నడిరోడ్డే బస్టాండుగా మారింది. ఎలా వచ్చిన బస్సులు అలా నిలిచి దూర ప్రాంతాలకు వెళుతున్నాయి. నడిరోడ్డుపై బస్సులు ఆగడం వల్ల ప్రజలు విద్యార్థులు రైతులు మహిళలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇరుకుగా ఉన్న బస్టాండ్‌ను ఆక్రమించుకున్న అక్రమ కట్టడాలను అధికారులు తొలగించి సీసీ రోడ్డు వేయించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆరోపించారు. దుకాణాలు హోటళ్ల ముందు ద్విచక్ర వాహనాలు నిలబెట్టడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడిందని ప్రజలు వాపోయారు .నడిరోడ్డుపై బస్సులు నిలబడడంతో ప్రజలు నానా అవస్థలు పడి ప్రయాణిస్తున్నారు .బస్సు షెల్టర్ ఉన్నప్పటికీ అందులో మరుగుదొడ్లు నిర్మించడం వల్ల దుర్వాసనని భరించలేకపోతున్నామని కూర్చోడానికి సరైన వసతులు లేవని ప్రజలు ఆరోపించారు .సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని నూతన బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు .నడిరోడ్డు పై వాహనాలు బస్సులు నిలబడడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపించారు.

ఇంటింటికి తెలుగుదేశం

విశాలాంధ్ర - పత్తికొండ: మండలంలోని హోసూరు గ్రామంలో మంగళవారం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి కేఈ శ్యాంబాబు తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా, జనసేన పార్టీలు అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలుతో పాటు, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, 50 ఏళ్లు నిండిన వారికి 4 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వాకిట శ్రీనివాసులు, గుడిసె నరసింహులు, జగ్గుల ఆంజనేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలి

విశాలాంధ్ర -కల్లూరు: ఓటర్ల జాబితాపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని ఖచ్చితమైన జాబితా సిద్ధం చేసుకుని రాబోయే ఎన్నికలకు నిష్పక్షపాతంగా సిద్ధంగా ఉండాలని తాసిల్దార్ మునువేలు బిఎల్ఓ లకు సూచించారు. ఈ మేరకు మంగళవారం కల్లూరు అర్బన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో డిప్యూటీ తాసిల్దార్ ఆధ్వర్యంలో బీఎల్వోల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పాల్గొని మాట్లాడుతూ అభ్యర్థులు ఇచ్చే ఫిర్యాదులను ఫారం 6,7,8, నంబర్లపై అవగాహనలు ఇస్తూ సంబంధించిన ఫారంలోనే నమోదు చేయించి సమస్యలు పరిష్కార దిశకు ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. బోగస్ ఓటర్ జాబితాపై నిష్పక్షపాతంగా పనిచేస్తూ ముందుకు తీసుకెళ్లాలని ఏఎస్‌డి లిస్టును ప్రతి ఒక్క బిఎల్ఓలు అందు బాటులో ఉంచుకోవాలని ఎప్పుడు ఎన్నికల కోడ్ వచ్చిన ఓటర్ల జాబితా అందించేందుకు సిద్ధపడి ఉండాలన్నారు. బీఎల్వోలు సూరిబాబు, పద్మ, కోటేశ్వరరావు రామాంజనేయులు, మద్దిలేటి, ఖాజాలు పాల్గొన్నారు.

నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి : గౌరు చరితారెడ్డి

విశాలాంధ్ర- కల్లూరు: నిరంకుశ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరీ చరితారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని దేవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉద్యోగం - మన హక్కు అనే నినాదంతో రాయలసీమ గర్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున నిరుద్యోగులతో, విద్యార్థులతో సమావేశం లో యువత కు జాబ్ క్యాలెండర్ ఇవ్వక ఈ నాలుగున్నర సంవత్సరాల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి మోసం చేశాడని,వైసీపీ ప్రభుత్వం నీ గద్దె దింపుతామని, నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉండాలని గౌరు దంపతులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాణ్యం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి, నందికొట్కురు నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి గౌరు వెంకటరెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ పాల్గొన్నారు. రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ చైర్మన్ శ్రీ రాములు,విద్యార్థి విభాగం నాయకులు అయ్యస్వామి, నాగరాజు, కోనేటి వెంకటేశ్వర్లు, ఎద్దుపెంట అంజి, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ, టీడీపీ నాయకులు పుసులూరు ప్రభాకర్ రెడ్డి, గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి,పాలకోలను సుధాకర్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,మైనారిటీ నాయకులు మహబూబ్ బాషా,తదితరులు పాల్గొన్నారు.

హంద్రిపై బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

విశాలాంధ్ర - గోనెగండ్ల / దేవనకొండ రూరల్ గోనెగండ్ల మండల పరిధిలోని గంజిహల్లి గ్రామం నుండి తెర్నెకల్ వెళ్లె మార్గ మధ్యంలో హంద్రీ పై రూ.47 కోట్ల వ్యయంతో బ్రిడ్జ్, రోడ్డు పనులకు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త బుట్టా రేణుకలు భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే చెన్న కేశవరెడ్డి మాట్లాడుతూ రహదారులు గ్రామానికి మరో గ్రామానికి రహదారి లేకపోతే సమాచార విస్తరణ ఆలస్యంగా జరుగుతుందని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం చేయడం వల్ల దేవనకొండ మండలంలోని రైతులు పండించిన పంటలను ఎమ్మిగనూరు మార్కెట్ యార్డుకు తరలించేందుకు సులువైన మార్గమని, అలాగే వ్యాపారులు ఎమ్మిగనూరు పట్టణంలో విక్రయించేందుకు సులువుగా ఉంటుందని అన్నారు. ఎమ్మిగ నూరు మండల కన్వీనర్ బిఆర్ బసిరెడ్డి , నాయకులు బుట్టా శివ నీలకంఠ, సింగల్ విండో ప్రెసిడెంట్ తిరుమలరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకట్రామి రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ బందే నవాజ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్సూర్, సింగిల్ విండో ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, గంజిహల్లి సర్పంచ్ తోలు రాముడు, దేవనకొండ ఎంపీపీ భర్త లుముంబా, తెర్నేకల్ సర్పంచ్ అరుణ్ కుమార్, గాజులదిన్నె ప్రాజెక్టు ఈఈ శైలేశ్వర్, డిఈలు విజయకుమార్, లక్ష్మణ్ కుమార్, ఏఈలు రవి ప్రసాద్, ఉదయభాస్కర్, అలీ పాల్గొన్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయండి - జేసీ

విశాలాంధ్రబ్యూరో - కర్నూలు : జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం శంకుస్థాపనకు విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేలా బార్ అసోసియేషన్ సభ్యులు సహాయ సహకారాలు అందజేయాలని జాయింట్ కలెక్టర్ నారప రెడ్డి మౌర్య కోరారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం శంకుస్థాపనకు విచేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులతో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ ఈ నెల 14వ తేది రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్నాథగట్టు ప్రాంతంలో ఉన్న జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం శంకుస్థాపనకు విచ్చేయనున్నారన్నారు. జిల్లా స్థాయిలో ఉన్న ట్రిబ్యునల్స్, జ్యూడిషియల్ అధికారుల వివరాలను బార్ అసోసియేషన్ సభ్యులను జేసీ అడిగి తెలుసుకొన్నారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ మధుసూదన్ రావు, డిటిసి శ్రీధర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఆర్.ఆనందరావు, కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.నాగభూషణ నాయుడు, బార్ అసోసియేషన్ సెక్రెటరీ లక్ష్మణ్, ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి - రాష్ట్ర ప్రధాన

విశాలాంధ్ర - ఆస్పరి : అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు, కార్యకర్తులు, ఆయాల సమావేశంను ప్రశాంతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సంపూర్ణ పోషణ ప్రీ స్కూల్ పిల్లలకు పాలు, బియ్యం, ఆయిలు, పప్పు, గుడ్లు ప్రభుత్వం సక్రమంగా పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. రెండు నెలలుగా అంగన్వాడి సెంటర్లకు సరుకులు సక్రమంగా అందడం లేదని, దీనివలన సెంటరులో పిల్లలకు ఏమి వండి పెట్టాలో తెలియని పరిస్థితుల్లో అంగన్వాడి టీచర్స్ ఉన్నారని తెలిపారు. సమ్మె కాలంలో ఇస్తామన్న వేతనం తక్షణమే ఇవ్వాలని, గత ఐదు, ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న అద్దె బకాయిల బిల్లులను తక్షణమే బ్యాంక్ అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సకాలంలో వేతనాలు రాకపోవడంతో నిర్వహణ బాధ్యత భారమైపోయిందని సెంటర్ నిర్వాణ కోసం బయట నుంచి అప్పు తెచ్చుకొని సెంటర్ నిర్వహించుకోవడం జరుగుతుందని, రకరకాల యాప్స్ పేరుతో రోజు రోజుకు పని భారం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంగన్వాడీలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, ఏఐటియూసీ మండల కార్యదర్శి కృష్ణ మూర్తి, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీదేవి, ప్రమీల, విజయ లక్ష్మి, రాజమ్మ, విమల, జయలక్ష్మి, సజీవమ్మ, సరోజమ్మ, చిట్టెమ్మ, సువర్ణ, మంజుల పాల్గొన్నారు.

ఎంసీసీని పటిష్టంగా అమలు చేయాలి - జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ)పై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎంసిసి టీమ్‌లకు నిర్వహించిన శిక్షణ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు అమల్లోకి వస్తుందన్నరు. స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పించా ల్సిన బాధ్యత ఎంసిసి టీమ్స్ మీద ఉందన్నారు. రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు ఎన్నికల నిర్వ హణలో కాళ్లు, చేతులైతే ఎంసిసి టీమ్స్ మాత్రం ఎన్నికల నిర్వహణలో కళ్లు, చెవు లుగా ఉండి విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ముందుగానే టీమ్‌లను ఏర్పాటుచేసి ఏమి చేయొచ్చు, చేయ కూడదనే అంశాల మీద ఇప్పటి వరకు మూడు సార్లు శిక్షణ ఇవ్వడంతో పాటు వారి బాధ్యతలను తెలియ చేయడం జరిగిందన్నారు. జాయింట్ కమీషనర్ (జీఎస్టీ) ఎం.సుధా కర్ రావు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఏపీఐఐసి జెడ్ఎం సోమశేఖర్ రెడ్డి, హౌసింగ్ పిడి సిద్ధ లింగమూర్తి పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన..

తుగ్గలి - కర్నూలు : బళ్ళారి మాజీ మేయర్ శశికళా కృష్ణ మోహన్‌లు మంగళ వారం టీడీపీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారాలోకేష్‌ను మర్యాద పూర్వ కంగా కలిశారు. అనంత పురం జిల్లా పెనుగొండలో లోకేష్‌కు కలసి పూల మాలలువేసి కనకదాస్ విగ్రహానికి బహుకరించారు. శశికళా కృష్ణమోహన్ ఆలూరు నియోజకవర్గం టీడీపీ సీటును ఆశిసున్నారు. వారు నారా లోకేష్‌తో మాట్లాడుతూ కర్నూలు పార్లమెంట్, ఆలూరు అసెంబ్లీ సీటును కురువ సామాజిక వర్గంకు కేటాయించాలని లోకేష్‌ను కోరారు. సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

రూ.85 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టు పనులకు శంఖుస్థాపన

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు : భారత రైల్వే ఆధునికరణ కార్యక్రమంలో భాగంగా రూ.85 వేల కోట్లకుపైగా విలువైన రైల్వే ప్రాజెక్టు పనులకు గుజరాత్ రాష్ట్రంలోని అహమ్మదాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేశారని హైదరాబాద్ డివిజన్ డిఈఎన్ (లైన్స్) అరుణ్ కుమార్ శర్మ తెలిపారు. మంగళవారం భారత ప్రభుత్వం గ్యారెంటీ కార్యక్రమాలలో భాగంగా భారత రైల్వే ఆధునికరణ కార్యక్రమం గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నుండి రూ.85 వేల కోట్లకు పైగా విలువైన రైల్వే ప్రాజెక్టు పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన నిర్వహించి జాతికి అంకితం చేసిన కార్యక్రమాన్ని కర్నూలు రైల్వే స్టేషన్ నుంచి లైవ్ ప్రోగ్రాంను వీక్షించిన ఇండియన్ రైల్వే హైదరాబాద్ డివిజన్ డీఈఎన్ లైన్స్ అరుణ్ కుమార్ శర్మ, ఏడిఎస్టియు భాస్కర్, చాంబర్స్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, మెంబర్ డి వెంకట్ రాజు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ డివిజన్ డిఈఎన్ లైన్స్ అరుణ్ కుమార్ శర్మ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ దాదాపు 240 గూడ్స్ షెడ్‌లు, 69 కంటే ఎక్కువ గతి శక్తి మల్టీ మోడల్ కార్గో టెర్మినల్స్, సుమారు 69 రైల్ కోంచ్ రెస్టారెంట్లు మరియు 900 కంటే ఎక్కువ ఒక స్టేషన్ వన్ ప్రోడక్ట్ స్టాల్స్/ట్రాలీలు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన అంకితం చేశారన్నారు.గూడ్స్ షెడ్‌లకు సరైన అప్రోచ్ రోడ్లు, లారీలకు ఇబ్బంది లేని రాకపోకలకు అనువైన మార్గం , తగినంత లైటింగ్ ఏర్పాట్లు, మర్చంట్ రూమ్, హమాలీల కోసం విశ్రాంతి గది, తదితర వాటిని అభివృద్ధి చేయడం ద్వారా ఫ్రైట్ టెర్మినల్స్‌లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి భారతీయ రైల్వే కట్టుబడి వుంటుందన్నారు. ఇది టెర్మినల్స్ నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుతుంది, వ్యాగన్ టర్న్‌అరౌండ్‌ని మెరుగు పరచి ప్రజలను సంతృప్తి పరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఎస్టీయూ భాస్కర్, చాంబర్స్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, యూఆర్‌యూసీసీ మెంబర్ డి వెంకట్ రాజు, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ మున్నా జీరావ్, స్టేషన్ మేనేజర్ శేషపణి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు మునిస్వామిని పరామర్శించిన డాక్టర్ మాచాని సోమనాథ్

విశాలాంధ్ర - గోనెగండ్ల: జర్నలిస్టుముని స్వామిని డాక్టర్ మాచాని సోమనాథ్ పరామర్శించారు. గత మూడు రోజులు క్రితం ముని స్వామి బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయి కర్నూలు ప్రైవేటు ఆర్కా ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఐజేయూ జాతీయ కమిటీ సభ్యులు, విశాలాంధ్ర బ్యూరో, కె.నాగరాజు, డాక్టర్ మాచాని సోమనాథ్, మాజీ ఎంపీపీ కేవి కృష్ణ రెడ్డి, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ పరమేశ్వర రెడ్డి, జనసేనా ఎమ్మిగనూరు నియోజకవర్గ మీడియా ఇన్చార్జి గానిగ బాష, వాల్మీకి నాయకులు బడేసా నాయుడు, లక్ష్మి నారాయణ, మంగళవారం ఆసుపత్రికి వెళ్లి పరామశించారు. ముని స్వామి ఆరోగ్య పరిస్థితి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మునిస్వామి కుటుంబ సభ్యులను ఓదార్చి, పరామశించి, ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆర్మీ సుధాకర్, అక్బర్, టీంకు, కోండలు, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-హొళగుంద : ముస్లిం సోదరుల ఎంతో పవిత్రంగా భావించి రంజాన్ నెల కటోర ఉపవాస దీక్షలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయని పెద్ద మసీదు మౌలి హబీబుల్లా తెలిపారు. రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం సోదరులు కటోర ఉపవాస దీక్షలు పాటిస్తారన్నారు. ఉపవాస దీక్షలో కోసం అన్ని మసీదులో మంచినీరు విద్యుత్ ఫలహారాల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. మసీదులను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. రంజాన్ నెల సందర్భంగా ముస్లిం సోదరులకు మసీదులన్నీ కిటకిటలాడాయి. ముస్లిం సోదరులు రంజాన్ నెలలో కటోర ఉపవాస దీక్షలను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుతారు .మండలంలో ముస్లిం సోదరులు రంజాన్ నెల కటోర ఉపవాస దీక్షలను పాటించారు. ఉపవాస దీక్షలకు ప్రజలు బంధుమిత్రులు ఖర్జూర,పాలు, బ్రెడ్లు, పండ్లు,సేమియాలు, పాయసం, బిర్యాని ప్యాకెట్లను పంపిణీ చేశారు. కొందరు దాతలు పేద ముస్లిం సోదరులకు నిత్యవసర సరుకులను అందించారు. ఉపవాస దీక్షను ముస్లిం సోదర, సోదరీమణులు తెల్లవారుజామున 5 గంట లోపే సెహరీ చేసి ఆరు గంటల 32 నిమిషాలకు ఇఫ్తిహర్‌తో ఉపవాస దీక్షలను విరమిస్తారు.

గిట్టుబాటు ధరరాక గుండెపోటుతో రైతు మృతి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామానికి చెందిన రైతు కటికె ఖాదర్ (32) తాను పండించిన మిరప పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ తిక్కారెడ్డి తరుపున టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, శివ, చంద్రశేఖర్, హనుమంతు, సిద్ధప్ప, నరసప్ప, తిక్కయ్య, నాగప్ప, రవి, ఈరన్న మృతదేహానికి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మట్టి ఖర్చులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

వైఎస్ఆర్ భీమా పంపిణీ : చిన్నతుంబళంలో గుండెపోటుతో మృతి చెందిన కటికె ఖాదర్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీటీసీ ఎల్లప్ప, వెల్ఫేర్ అసిస్టెంట్ పుణ్యావతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొడ్డన్న, వైసీపీ నాయకులు వీరేష్, మదిరె రాముడు, బ్రహ్మయ్య, వలి బాష, గంగాధర్, నరశింహాచారి, వెంకటేష్ వైఎస్ఆర్ భీమా పథకం కింద తక్షణ సహాయంగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మిగిలిన మొత్తం రూ. 90 వేలు భార్య షాహిణీ బ్యాంకు ఖాతాకు జమ చేయనున్నట్లు మాజీ ఎంపీటీసీ యల్లప్ప స్పష్టం చేశారు. వైఎస్ఆర్ భీమా పథకం పేదలకు వరంలాంటిదని అన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

కేశవరెడ్డిలో ఘనంగా క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : నగరంలోని అన్ని కేశవరెడ్డి పాఠశాలలలోని 6 నుండి 9 తరగతుల విద్యార్థినీ, విద్యార్థుల మధ్య అంతర్గత క్విజ్ పోటీలు స్థానిక వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జనరల్ నాలెడ్జ్ తో పాటు అన్ని సబ్జెక్టుల పై డైరెక్టు క్వశ్చన్, ఇమేజ్, ఆడియో మరియు రాపిడ్ రౌండ్‌లను నిర్వహించారు. అన్నిరౌండ్లలో అసాధారణ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు యన్. కేశవరెడ్డి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు యన్. కేశవరెడ్డి మాట్లాడుతూ పిల్లలు మధ్య ఆహ్లాదకరమైన పోటీ తత్వాన్ని ఏర్పరుస్తూనే వారిలోని అంతర్గత ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే ఎన్నో కార్యక్రమాలు తమ పాఠశాలలు నేటికీ చేపడుతూనే ఉన్నాయన్నారు. అందులో భాగంగానే ఈనాడు కర్నూలు జోనుకు సంబంధించిన 7 బ్రాంచ్‌ల్లోని విద్యార్థుల మధ్య ఈ లిజనరల్ నాలెడ్జ్‌తోపాటు అన్ని సబ్జెక్టులపై లిక్విజ్ పోటీలు నిర్వహించామన్నారు. ఈ క్విజ్ పోటీలలో ప్రతిభను చాటిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే రాబోయే లిఅంతర్గత స్టేట్ వైడ్ క్విజ్ పోటీల్లో కూడా తమ ప్రతిభను చాటాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీలోకి భూమాకిషోర్ రెడ్డి అనుచరులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఇటీవల భూమా కిషోర్ రెడ్డి బిజెపిని వీడి వైస్సార్సీపీలో చేరడం వలన కిషోర్ రెడ్డి వెంట ఉన్న నాయకులు అసంతృప్తి చెంది మాజీ మంత్రి, టీడీపీ అభ్యర్థి భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. చాగలమర్రి మండలంలోని కొలములపేట గ్రామంకు చెందిన హరిచంద్ర రెడ్డి, నరసింహారెడ్డి, సుబ్బరామిరెడ్డి, చంద్రఓబులరెడ్డి, సహదేవరెడ్డి, ప్రతాప రెడ్డి, సుబ్బారెడ్డితో పాటు మరో 30 కుటుంబాలు చేరాయి. డి.కొత్తపల్లి గ్రామంకు చెందిన విక్రమ్, నర సింహ రెడ్డి, రమణ రెడ్డి, నాగేశ్వరావు, లక్ష్మయ్య, జయరాం రెడ్డి, హరినాథ్ రెడ్డి, రఘునాథరెడ్డి, ఈశ్వర్ రెడ్డితోపాటు మరో 20 కుటుంబాలు టీడీపీలో చేరారు. పెద్దవంగలికి చెందిన ఓబయ్యతో పాటు మరో 45 కుటుంబాలు, మల్లవేముల గ్రామానికి చెందిన టీఎన్ఎల్ పుల్లయ్య మరో 20 కుటుంబాల వారు కిషోర్‌రెడ్డి పార్టీని వీడి భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు.టీడీపీ యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్, చాగలమర్రి మాజీ ప్రెసిడెంట్ అన్సర్ బాష, టీడీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పి.నాగిరెడ్డిపల్లెలో ఘన స్వాగతం

మండలంలోని పి.నాగిరెడ్డి పల్లె గ్రామంలో టీడీపీ అభ్యర్థి అఖిలప్రియ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామానికి చేరుకోగానే అఖిలప్రియ, కేంద్ర కాటన్ బోర్డు మాజీ సభ్యులు, తాలూకా టీడీపీ నాయకులు సీవీ శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసుకు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి, సీనియర్ న్యాయవాది శివరామిరెడ్డి, బద్రి సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మనోహర ఆచారి తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్‌ఆర్ హలీమ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల పట్టణం పద్మావతి నగర్‌లో త్రిబుల్ ఆర్ హలీం సెంటర్‌ను నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ ప్రారంభించారు. త్రిబుల్ ఆర్ హలీం సెంటర్ నిర్వాహకులు మసూల్దార్ అబ్దుల్ రహిమాన్, జుబేర్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హాలీమ్ సెంటర్‌ను లక్ష్మీ నరసింహ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఒక్క పొద్దు (రోజా) ఉండే రోజాదారులకు ఈ యొక్క హలీం బలవర్ధకమైన ఆహారం అని త్రిబుల్‌ఆర్ హలీం సెంటర్‌ను ఆదరించాలని ఆయన కోరారు. కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ తీసుకునే బలవర్ధకమైన ఆహారము హలీం అని ఆయన పేర్కొన్నారు. నిర్వాహకులు మసూల్దార్ అబ్దుల్ రహిమాన్, జుబేర్ లు మాట్లాడుతూ టెస్ట్ మే బెస్ట్, త్రిబుల్‌ఆర్ ఎవరెస్ట్ అనే నినాదంతో ఈ యొక్క హలీం సెంటర్‌ను హైదరాబాద్ కు చెందిన బావర్చి వంట మాస్టర్ లతో తయారు చేయడం జరుగుతుందని మాయొక్క హలీం సెంటర్ ను ఆదరించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫరూక్, ముత్యాల మమ్మద్ రఫీ, శేఖర్, పఠాన్ హబీబ్ ఖాన్, ఖాదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం - జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - కర్నూలు క్రైం : ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. మంగళవారం జిల్లాలోని కర్నూలు, ఆదోని, పత్తికొండ సబ్ డివిజన్‌లలోని పలు ప్రాంతాల్లో కేంద్ర సాయిధ బలగాలైన సశస్త్ర సీమా బల్ సిబ్బందితో కలిసి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. నన్నూరు, ఉయ్యాలవాడ గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. కర్నూలు సబ్ డివిజన్, కర్నూలు రూరల్ సర్కిల్, ఓర్వకల్లు మండలంలోని నన్నూరు, ఉయ్యాలవాడ గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు ఎస్సై రాజారెడ్డి ఉన్నారు. ఆదోని సబ్ డివిజన్, ఆదోని పట్టణ కేంద్రం లోని భీమా సర్కిల్, చాంద్ సాబ్ రోజా దర్గ, మండిగేరి, ఇందిరానగర్, రాజీవ్ గాంధీనగర్, ఆర్టీసీ కాలనీ, ఎస్కేడీ కాలనీలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌బి అసిస్టెంట్ కమాండెంట్ రాజేష్, ఆదోని పట్టణ సీఐలు గోపినాథ్, తేజమూర్తి, ఉన్నారు. చిప్పగిరిపీయస్ పరిధిలోని చిప్పగిరి, బెలడోన, కుందనకుర్తి, రామదుర్గం, గుమ్మనూరు, దేగులపాడు, ఏరూరు, నగరడోన గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సీఐ వెంకటేశ్వర్లు, చిప్పగిరి ఎస్సై రిజ్వాన్ పాల్గొన్నారు.

942 మంది గైర్హాజరయ్యారు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ప్రశాంతంగా నిర్వహించినట్లు ఆర్ఐవో గురవయ్య శెట్టి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా 24,916 మందికి గానూ 23,974 మంది హాజరయ్యారని 942 మంది గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు. జిల్లాలో ఎవరన్నా పరీక్షలకు మాస్ కాఫీ పాల్పడితే ఉపేక్షించేది లేదని అటువంటి వారిపైన కఠినమైన తప్పని వారి హెచ్చరించారు ,పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ఒక నిమిషం ఆలస్యమైన అనుమతించబడదని వారు తెలిపారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - పాములపాడు : వైసీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన పాములపాడులో మండల వైసీపీ అధ్యక్షుడు జి.రామలింగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక వైద్యశాలలోరోగులకు పళ్ళ, బెడ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల అభివృద్ధికి పాటుపడ్డాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు చౌడయ్య, విజయసింహారెడ్డి, వైసీపీ కార్యదర్శి మధుసూదన్ రావు, సర్పంచులు వరప్రసాద్, రాజశేఖర్ కోట్ల నాగేశ్వర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల కోసం పుట్టిన పార్టీ వైసీపీ

విశాలాంధ్ర- చాగలమర్రి : పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి జగనన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారని మండల వైయస్సార్ కాంగ్రెస్ కన్వీనర్ కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వీరభద్రుడు, చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ షేక్ సోహెల్‌లు తెలిపారు. స్థానిక మహబూబ్ వలి కాలనీలోని వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ 14 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి పెద్దమ్మకానం వీధిలోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ చనిపోగానే ముఖ్యమంత్రి జగనన్న రాష్ట్రంలోని పేద ప్రజలను అన్ని విధాల ఆదుకోవాలన్న గొప్ప ఉద్దేశంతో పార్టీని స్థాపించారని వారు కొనియాడారు. ఆప్రకారమే జగనన్న నవరత్నాల ద్వారా అర్హులైన పేదలందరికీ తమ ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ, ఎంపీటీసీ ఫయాజ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి , వైసీపీ మండల ఉపాధ్యక్షుడు ముల్లా ఖాదర్ బాష, పెయింటర్ షరీఫ్, విద్యా కమిటీ చైర్మన్లు అబ్దుల్లా, మహబూబ్ సున్నా, వార్డు సభ్యుడు బ్రాందీన్, వైసీపీ నాయకులు మదర్‌వలి, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కోడుమూరు: యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైసిపి మండల కన్వీనర్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బి.వెంకటేష్, డీలర్ జగదీష్, కెవిఆర్ రవికుమార్, సాయిముఖేష్,శెట్టిశ్యాం కుమార్, వంశీ, లింగన్న, వీరన్న,గోపి,సురేష్,పుల్లయ్య,రాజరమేష్,మాదన్న,మల్లేష్‌లుపాల్గొన్నారు.
హాళగుంద : వైసీపీ సీనియర్ నాయకుడు ఈసా అన్నారు. హొళగుందలో మంగళవారం వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసీపీ నాయకులు ఎంపీటీసీలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - నంద్యాల : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ మరణం తర్వాత వారి తనయుడు జగన్మోహన్ రెడ్డి వేసిన బాటలో మనమంతా ఐకమత్యంగా కలసి పయనించి 14వ వైసీపీ ఆవిర్భావ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముందుగా డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీమంత్రి శిల్పా మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ప్రసాద్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, పట్టణ ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభించి 13 వసంతాలు పూర్తి చేసుకుని 14వ ఆవిర్భావ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో శుభ పరిణామమన్నారు. ఎన్నికలకు కేవలం 40 నుండి 45 రోజులు మాత్రమే సమయం ఉన్నదని ఎవరు అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా, ఏమరపాటుతో ఉండరాదని హెచ్చరించారు. ప్రతి ఎలక్షన్లలో అందరూ కష్టపడాలని ప్రతిపక్షాలకు ఏ ఒక్క అవకాశం ఇవ్వకుండా విజయం సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, ఎంఎస్ఎంఇ డైరెక్టర్ కలాం బాష , మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, వైసీపీ కౌన్సిలర్, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జులు, వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా టర్నింగ్ నందు డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం మండలం వైయస్సార్ పార్టీ అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు జయకృష్ణ మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ ఆవిర్భవించి 13 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ఆర్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ పథకాల, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మన నియోజక వర్గానికి చేస్తున్న అభివృద్ధి గురించి, సేవా కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం, పట్టణ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మారుబోతుల విజయ్ కుమార్, విజయ్ చౌదరి, సుల్తాన్, కరీముల్లా, రాజగోపాల్, బాలస్వామి ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మంగళవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందికొట్కూర. నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దార సుధీర్ స్థానిక పార్టీ కార్యాలయం నందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ప్రగతి కోసం ఏర్పాటు చేసిన ఏకైక పార్టీ వైసీపీయూనన్నారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమంతో పాటు విద్యా, వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఏకైక సీయం వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. నేడు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు వైసిపి జెండాను ఆవిష్కరించడం జరిగిందన్నారు. అనంతరం పార్టీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్, ఎంపీపి, పట్టణ అధ్యక్షులు, పట్టణ వైసిపి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు మన్సూర్, ఉపాధ్యక్షులు చింతా విజ్జి, ఉపేంద్ర రెడ్డి, మైనారిటీ జోనల్ ఇంఛార్జి అబూబక్కర్, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్, నందికొట్కూరు జెసియస్ కన్వీనర్ ఓంకార్ రెడ్డి, కౌన్సిలర్ లు కాటెపోగు చిన్నరాజు, చాంద్ భాష, చెరుకు సురేష్, సురేష్ యాదవ్, నందికొట్కూరు పట్టణ యూత్ వింగ్ ప్రెసిడెంట్ లడ్డూ వైసిపి నాయకులు బద్దుల శ్రీకాంత్, రవింద్రా రెడ్డి, ఆశాం, కురువ శ్రీను, రైతు సంఘం బాబు, ఆర్ట్ శ్రీను, కోకిల రమణారెడ్డి, రజిని కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, బోయ శేఖర్, సలామ్, వి.ఆర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగన్ మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-కొత్తపల్లి : రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కె. సుధాకర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహాత్మ గాంధీ, స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌ల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగఎల్లయ్య, కో-ఆప్షేడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, ఎంపీటీసీలు బాలరాజు, శివన్న, జగనన్న ఇళ్లస్థలాల మండల కో-ఆర్డినేటర్ పరశురాముడు, మాజీవైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకులు చింతమాను శ్రీనివాసులు యాదవ్, మొల్లబాష, లింగారెడ్డి, ఏసేపు, జయన్న, యేసురావు, నారాయణరెడ్డి, మద్దిలేటి యాదవ్, రవీంద్రారెడ్డి, రామిరెడ్డి, రహంతుల్లా, రామకృష్ణ, కొక్కెరంచ రవీంద్రారెడ్డి, నందిశ్వరరెడ్డి, జయరాంగౌడ్, నంద్యాల ఉస్మాన్, నాగన్న, నూరుల్లా, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు ఖాయం-మండల టీడీపీ అధ్యక్షులు టి.బలరాంగౌడ్

వెల్దుర్తి - విశాలాంధ్ర : పత్తికొండ నియోజక వర్గంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని మండల టీడీపీ అధ్యక్షులు టి. బలరాంగౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పత్తికొండ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ కేఈ శ్యాంబాబు ఆదేశాల మేరకుమంగళవారం మండల టీడీపీ అధ్యక్షులు టి.బలరాంగౌడ్ ఆధ్వర్యంలోవెల్దుర్తి గ్రామ పంచాయితీ లోని 1వ వార్డు నందు శంఖారావం,సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులుబొమ్మన రమాకాంత్రెడ్డి, బొమ్మన శేఖర్రెడ్డి, ఈఎల్ తిరుమలేష్ గౌడ్, ఎర్రబజారు, ముస్లిం మైనార్టీ ఉస్మానా బాష, ముల్లబషీర్ రాఘవేంద్రగౌడ్,మెకానిక్ నారాయణ, మోష, బాలరాజు, రాజరమేష్, ఐటిడిపి కన్వీనర ,సూరి, ప్రసాద్, మహేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : మండలం కేంద్రమైన క్రిష్ణగిరిలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి బస్టాండ్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ 13 ఏళ్లు పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెట్టినటువంటి ఘనత వైసీపీకి దక్కిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆనాడు ప్రవేశపెట్టిన వైసీపీ పార్టీ నేడు ఎంతో బలోపేతంగా ముందుకు కొనసాగుతుందని వారు తెలిపారు. అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని వైసీపీ అధికారంలో ఉండడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన బలోపేతం చేయడంతో దేశంలోనే ఒక ఉన్నతమైన పార్టీగా గుర్తింపు వచ్చిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రజల సమస్యలను తెలుసుకుంటూ రైతు శ్రేయస్సు కోరే పార్టీ వైసీపీ పార్టీ అన్నారు. ప్రజల గుండెల్లో స్థిరంగా నిలిచిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కన్వీనర్ లక్ష్మి కాంత్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ నక్కశాలు, జయరామిరెడ్డి, సుభాష్ బాలమద్ది, రామకృష్ణ, రామళ్లకోట బాష, కత్తి మోహన్, శ్రీరాములు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ చేయూత చెక్కుల అందజేత

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణం లో స్థానిక మండల సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన 4వ విడత వై యస్ ఆర్ చేయూత కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ఎమ్మిగనూరు సమన్వయకర్త బుట్టా రేణుక హాజరై 4275 మంది అక్కచెల్లెమ్మలకు 8.02 కోట్ల చెక్కును వారి చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ 45 నుంచి 60 ఏళ్ల వయసు గల మహిళలకు సరైన ఆర్థిక చేయూతనిస్తే, వారి కుటుంబం, తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని గట్టిగా నమ్మి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లోని అక్కచెల్లెమ్మల కోసం 'వైయస్ఆర్ చేయూత' పథకాన్ని ప్రవేశపెట్టి,ఏటా రూ18,750 ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు మన జగనన్న అని తెలిపారు. రాష్ట్రంలోని మహిళలను తన సొంత అక్కచెల్లమలుగా భావించి,అందరిలో వారి గౌరవాన్ని పెంచేలా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారికి తోడుగా ఉండేందుకు వారికి ఆర్థికంగా సాయం చేశారు మన జగనన్న. డ్వాక్రా రుణ మాఫీ చేసి, జగనన్న చేయూత, జగనన్న చేదోడు.. ఇలాంటి పథకాలతో మహిళలకు డబ్బుని అందించి ఆ డబ్బుతో వారి కాళ్లపై వాళ్ళ నిలబడేందుకు సాయం చేస్తున్న జగనన్న తన అక్కచెల్లెమల కలలను నెరవేర్చుతున్నారన్నారు. అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం వైయస్ జగన్ పాలన సాగుతోందన్నారు. అక్కచెల్లెమ్మలు వివిధ జీవనోపాధులు ఏర్పాటుచేసుకుని తమ కాళ్లపై తాము నిలబడ్డారని అన్నారు. ఈ కార్యక్రమం నాయకులు, మండల కన్వీనర్ బిఆర్. బసిరెడ్డి, బుట్టా శివనీలకంఠ , ఎంపీపీ జి.కేశన్న ,మండల కన్వీనర్, జేసీఎస్ కన్వీనర్, పొదుపు మహిళ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు సీఎంపెద్దపీట -ఎమ్మెల్యే శ్రీదేవి

తుగ్గలి - విశాలాంధ్ర : మండల పరిధిలోని ఆర్ఎస్ పెండేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వైఎస్సార్ క్రాంతి పథకం ఏపీఎం ఆధ్వర్యంలో వైఎస్సార్ చేయూత చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి మహిళలతో కలసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 3,861 మందికి చేయూత నాలుగో విడత కింద మంజూరైన రూ.7.24 కోట్ల చెక్కును లబ్ధిదారులకు అందచేశారు. మన రాష్ట్రంలో ఈ నాలుగు విడుతలలో వైయస్సార్ చేయూత ద్వారా ఏటా రూ.18,750 చొప్పున క్రమం తప్పకుండా మన ముఖ్యమంత్రి సహాయం అందించేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి 26,98,931 లక్షల మంది అక్క చెల్లెమ్మకు వైఎస్ఆర్ చేయూత క్రింద మన ప్రభుత్వం అందిస్తున్న సాయం రూ. 5060.49 కోట్లతో కలిపి ఇప్పటివరకు 33,14,916 అక్క చెల్లెమ్మలకు తద్వారా దాదాపు కోటి మంది జనాభా కు మేలు కలిగిస్తూ మన ప్రభుత్వం ఈ ఒక్క పథకం ద్వారానే మొత్తం సాయం రూ.19,189.60 కోట్లు అని తెలియజేశారు. పేదవారు బాగుపడాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని తెలియజేశారు.అనంతరం తుగ్గలి మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన చాకలి రామాంజనేయులు కు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన రూ.35 వేల చెక్‌ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా నాయకులు, తుగ్గలి మండల అధికారులు, వైసీపీ మండల నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎమ్పీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.